

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

08 ఫిబ్రవరి 2026    పేజీలు : 08


## దోమల నివారణకు చర్యలు

- రూ.824 కోట్లతో అభివృద్ధి పనులు
- ఇన్ఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్
- మేయర్ స్థానానికి ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని మాజీ మేయర్ నిరసన.. మద్దతు తెలిపిన వైసీపీ
- కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి డుమ్మా కొట్టిన పలు కార్పొరేటర్లు
- పిఎన్ఎం స్కూల్‌కు గుర్తింపు కల్పించాలన్న డిప్యూటీ మేయర్
- అజెండాలోని 38 అంశాలకు కౌన్సిల్లో ఆమోదం
- టౌన్‌ప్లానింగ్ విభాగంపై దృష్టి పెట్టాలని కోరిన నూనె మల్లికార్జున



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ పరిధిలో దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కౌన్సిల్ సమావేశ మందిరంలో -మిగతా 2లో

## వన సంపదకు రక్షణ ఏదీ?




జిల్లా వెలుగొండ అటవీ రిజర్వ్ ప్రాంతాల్లో ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులతోపాటు అరుదైన ఔషధ గుణాలు కలిగిన వృక్ష.. వనజాతి సంపద.. తెల్లరాయి వంటి ఖనిజ నిక్షేపాలకు కూడా రక్షణ కరువైనట్లు తెలుస్తుంది. జిల్లా సరిహద్దు వెలుగొండ ప్రాంతాల్లో అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద పుష్కలంగా ఉండడంతో ఆ సంపదను అక్రమ మార్గంలో కొల్లగొట్టి సొమ్ము చేసుకునేందుకు రంగంలోకి దిగిన స్మగ్లర్లు ఏకంగా వెలుగొండ అటవీ రిజర్వు ప్రాంతాలోని రహస్య ప్రదేశాలు.. మార్గాలను తమ అక్రమ కార్యకలాపాలకు అడ్డగా ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో సమగ్ర పర్యవేక్షణతో అటవీ సంపద పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అటవీ అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితం అవుతుండడంతో.. స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ప్రభుత్వం అటవీశాఖతో సమన్వయం చేసిన పోలీస్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేస్తూ ఎక్కడికక్కడ మెరుపు దాడులతో అక్రమ కార్య కలాపాలను కట్టడం చేసేందుకు చర్యలు తీసుకుంటుండటం గమనార్హం.

★ అక్రమాలకు అడ్డాగా.. వెలుగొండ అడవులు ★ యథేచ్ఛగా తరలిపోతున్న ఎర్రచందనం.. మైనింగ్..
★ మృత్యువాత పడుతున్న వన్యజాతులు ★ కట్టడి చర్యల్లో పోలీస్ జోరు.. అటవీ శాఖ బేజారు
★ సమర్థత చాటుకుంటున్న పోలీస్ శాఖ ★ ప్రకటనలకే పరిమితం అవుతున్న అటవీశాఖ

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :**

అత్యవసర శాఖ విభాగమైన అటవీ శాఖ పర్యవేక్షణ వైఫల్యాలను అదునుగా భావిస్తున్న పలువురు స్మగ్లర్లు మైనింగ్ మాఫియా వేటగాళ్లు యదేచ్ఛగా రిజర్వు ప్రాంతాల్లోకి ప్రవేశించి అరుదైన ఎర్రచందనం వృక్ష సంపదను కొల్లగొట్టి రహస్య మార్గాల ద్వారా జిల్లా సరిహద్దులు దాటిస్తూ పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కార్యక్రమంలో అరుదైన తెల్లరాయి నిక్షేపాలకు నిలయమైన నెల్లూరు జిల్లాలోని అటవీ.. రెవెన్యూ.. పంచాయతీలకు చెందిన కొండలు.. గుట్టలు.. భూములపై కన్నేసిన మైనింగ్ మాఫియా ఒక్క సెంటు కూడా వదిలిపెట్టకుండా అనధికారిక తవ్వకాలతో కొల్లగొడుతున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో అనేకం ఉన్నాయి. ఇదిలా ఉండగా.. వెలుగొండ అటవీ రిజర్వు ప్రాంతాల్లో స్వేచ్ఛగా సంచరించే వన్యప్రాణి రకాలకు చెందిన దుప్పి, జింక, కొండ గొర్రె, అడవిపంది.. వంటి వాటితోపాటు అమాయక కుందేళ్లు, అడవికోళ్ళు -మిగతా 3లో

## కేసులు పెండింగ్ లేకుండా చూడండి

**నెలవారి నేర సమీక్షలో ఎస్పీ డా.అజిత వేజెండ్ల**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఉన్న ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్మార్ట్ పోలీసింగ్ ద్వారా ఆధునిక సాంకేతికత, డేటా విశ్లేషణ, సీసీటీవీ నిఘా, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లను వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించవచ్చని తెలిపారు. అదేవిధంగా జిల్లా అధికారులకు పిపిటి ద్వారా, జిల్లావ్యాప్తంగా ఉన్న ఎఫ్‌ఆర్‌ఎస్ (ఫేస్ స్టైగ్నైజేషన్ సిస్టం) కెమెరాలు, దాని ఉపయోగాల గురించి వివరిస్తూ, ఎఫ్‌ఆర్‌ఎస్ కెమెరాలు టెక్నాలజీ -మిగతా 2లో

## ప్రజాప్రతినిధులకు సంస్కారం తప్పనిసరి

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



వివరాలు 8లో


## మరమ్మత్తులకు నోచుకోక.. వినియోగంలో లేక !



2లో

## సర్వేపల్లి వైసీపీలో భారీ చేరికలు

**40 కుటుంబాలకు కాకాణి ఆహ్వానం**



03 పేజీలో

## మరమ్మత్తులకు నోచుకోక..

# వినియోగంలో లేక !



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలంలోని రాజుపాలెం గ్రామంలో చేతిపంపులకు మరమ్మతులు లేకపోవడంతో వినియోగానికి నోచుకోవడం లేదని దీంతో నిరుపయోగంగా మారాయి. రాజుపాలెంలో వంద ఇళ్లకు పైగా ఉండగా.. ఇక్కడ ఓ బోరు ద్వారా తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. గ్రామం మధ్యలో ఉన్న నీటి ట్యాంకు ద్వారా కొన్ని వీధులకు మాత్రమే తాగునీరు అందుతోంది. మిగతా వీధులకు సంబంధించి కొళాయిలు పాడైనా మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో వేసవికాలం సమీపిస్తుండడంతో ఇక్కడ చేతిపంపులు వినియోగంలో లేకపోవడంతో ఆయా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఇక్కడ పంచాయతీ బోర్లు పాడై నెలలు గడుస్తున్నా.. మరమ్మతులకు నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. చేతిపంపులు అందుబాటులో ఉండే సమయంలో నీటి కొరత ఉండేది కాదని, ఈ షయంపై పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. మరమ్మతులకు చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

## నిత్యన్నదానానికి విరాళం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జొన్నవాడ క్షేత్రం మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానానికి చెన్నై వాస్తవ్యులు ఎస్.ప్రభాకర్ రెడ్డి, సుహాసిని దంపతులు శనివారం ఆన్లైన్ ద్వారా శ్రీవార్ల నిత్య అన్న దానం నిమిత్తం రూ.1,01,116/- విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా దాత గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించడం జరిగినది అని చైర్మన్, ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణ అధికారి తెలిపారు.

## కేసులు పెండింగ్ లేకుండా చూడండి



(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించుకుని మిస్సింగ్ కేసులలో తప్పి పోయిన ట్రేస్ చేయడంలో నూ, నేర చరిత్ర ఆధారంగా పాత నిరగాళ్ల కదలికలు గుర్తించడం ద్వారా సదరు ఫేషి యల్ రికగ్నిషన్ సిస్టం నుండి పొందే అలర్ట్ ద్వారా పాత నేరస్తులను పట్టుకోవడంలో ఈ టెక్నాలజీ ఏవిధంగా ఉపయోగపడుతుందనే విషయాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా గ్రేవ్ కేసులలో నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తిచేసి చార్జిషీట్ దాఖలా చేయాలని, పిజిఆర్ఎస్ పిటీషన్లను తక్షణమే పరిష్కరించాలని, డయల్ 112 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెంచి, అతిక్రమిస్తున్న వారి బెయిల్ రద్దు చేయించి కోర్టు ద్వారా మరల రిమాండ్ పంపించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రోన్ సర్వే లెన్స్ విరివిగా చేయాలని, ముఖ్యమైన అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి తప్పక ఏర్పాటు చేసుకునేలా చూడాలని, అనుమానిత ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించాలని సూచించారు. మిస్సింగ్ కేసులలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే చేదించాలని, విలేజ్ విజిట్ తప్పక అందరూ చేయాలని తద్వారా రాబోయే సమస్యలను అరికట్టి పరిష్కరించవచ్చు అన్నారు. రాత్రిపూట అన్ని స్టేషన్లలో గస్తీలు ముమ్మరం చేయాలని, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రావ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో, రేప్ కేసులు, డికాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్పీసీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూ, ఎన్‌డిపిఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జనవరి నెలలో గుడ్‌వర్క్ చేసిన అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష, జిల్లాలోని డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నగర ప్రజల సమస్యలపై 'నూనె' వినతి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

నగర ప్రజలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు నూనె మల్లికా ర్జున యాదవ్ ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో దోమల బెడద, రోడ్లపై జంతువుల వల్ల ప్రమాదాలు, అక్రమ ఫ్లెక్సీలు, అక్రమ నిర్మాణాలు, నీటి కనెక్షన్లు లేకపోయినా పన్నుల నోటీసులు, పారిశుధ్య లోపాలు, పనిచేయని ట్రాఫి క్ సిగ్నల్స్, విభాగాల పనితీరు క్షీణత, సచివాలయాల్లో సిబ్బంది కొరత వంటి సమస్యలను ప్రస్తావించారు. ఈ సమస్యలను సీరియస్‌గా పరి గణించి నెల్లూరు నగర ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగేలా చర్యలు




తీసుకోవాలని ఇంచార్జి మేయర్‌ని కోరినట్లు తెలిపారు.

# దోమల నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ముందుగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తాగునీటి పథకానికి సంబంధించి రూ.554 కోట్లతో పనులు జరుగుతుండగా, రూ.506 కోట్ల వరకు పనులు 95 శాతం పూర్తయ్యా యని తెలిపారు. ఈ పనులు మార్చినాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రూ.580 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి రూ.520 కోట్ల వరకు పనులు జరిగాయని, 88 శాతం పనులు పూర్తయ్యాయని, జూన్ 22 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని నిర్ణయిం చామన్నారు. అదేవిధంగా రూ.824 కోట్ల తో అమృత్ పథకం, యుఐడిఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామ న్నారు. వీటికి సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు. ఇంచార్జ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడు తుండగా.. మాజీ మేయర్ పొట్లూరి స్రవం తి 'మా గిరిజన మేయర్ స్థానం.. మా గిరిజ నులకు ఇవ్వండి, మేయర్ స్థానానికి ఎన్ని కల నోటిఫికేషన్ ఇవ్వండి' అని ప్లకార్డు చేత పట్టి కౌన్సిల్ హాల్‌కు వచ్చి నిరసన తెలిపా రు. డిప్యూటీ మేయర్ తహసిన్ మాట్లాడు తూ.. నగరంలోని జెండా వీధిలో ఉన్న పిఎన్ఎమ్ బాలికల జూనియర్ కళాశాలకు గుర్తింపు లేక విద్యార్థినిలకు అందవలసిన పాఠ్యపుస్తకాలు సౌకర్యాలు అందడం లేదని







ఆమె తెలిపారు. మీరు గుర్తింపు ఉన్న మున్సిపల్ వీఆర్ కాలేజీకి వెళ్లి చదువు కోవాల్సి వస్తుందన్నారు. వచ్చే విద్యా సంవ త్సరం నుంచి అయినా.. ఆ కళాశాలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ఆమె కోరా రు. నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడేం దుకు ప్రయత్నించగా, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ జనసేన నుంచి తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్.. నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడాలని చెప్పడంతో, 14 డివిజన్ కార్పొరేటర్ ప్రతా ప్‌రెడ్డి తాను ప్రజా సమస్యలపై మాట్లాడా లని తనకు అవకాశం కల్పించాలని చెప్పా రు. అయితే రూప్ కుమార్ యాదవ్ కర్తం ప్రతాపరెడ్డిని కూర్చోవాలని చెప్పడంతో ప్రతాప్‌రెడ్డి తనకు అవకాశం కల్పించక పోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేశా రు. దీంతో జనసేన నుంచి కో ఆప్షన్ సభ్యు లు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడు తూ.. ఇన్చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించా లని, టౌన్‌ప్లానింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించాల న్నారు. నగరంలో దోమలు బెడద ఎక్కువ ఉందని, రాత్రిపగలు తేడా లేకుండా దోమ ల జోరు అధికంగా ఉందన్నారు. అదేవిధం గా శానిటరీ విభాగంలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందన్నారు. రూప్‌కుమార్ యాదవ్ మంచి పాలన అందించాలని నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ స్రవంతి ప్లకార్డుతో 'మా గిరిజన మేయర్ స్థానం మా గిరిజనులకు ఇవ్వండి మేయర్ స్థానానికి ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వండి' అంటూ పోడియం దగ్గరికి వచ్చి నిరసన తెలిపారు. ఆమెకు మద్దతుగా వైసిపి కార్పొరేటర్లు ఎస్కే సత్తార్, కామాక్షి, మొయిళ్ళ గౌరీ, నీలి రాఘవరావు, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, గుంజి జయలక్ష్మి, కాయల సాహిత్యలు పోడియం దగ్గర వెళ్లి మాజీ మేయర్‌కు వారు మద్దతు ఇచ్చారు. దీంతో ఇన్చార్జ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సభను కొద్దిసేపు వాయి దా వేశారు. అనంతరం సమావేశ ప్రారంభ మైన తర్వాత రూప్‌కుమార్ యాదవ్ మాట్లా డుతూ.. మేయర్ ఎన్నిక విషయం తన పరిధిలో లేదని, దానికి కొంత సమ యం పడుతుందని, గతంలో జరిగిన విషయాల ను ఆయన వివరించారు. తనకిచ్చిన బాధ్య తను తాను నిర్వహిస్తున్నానన్నారు. కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 14 మెయిన్ అజెండా, 13 సప్లిమెంటరీ అజెండా, 11 టేబుల్ అజెండా, మొత్తం ప్రవేశపెట్టిన 38 తీర్మానా లను అజెండాగా ప్రకటించగా.. అన్నింటినీ కౌన్సిల్ ఆమోదించింది. నగర పాలక సంస్థ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి కొంతమంది కార్పొరేటర్లు డుమ్మా కొట్టడం విశేషం. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్, నగర పాలక ఎస్ఈ రహమత్ జానీ, టిడ్కో ఎస్ఈ మహేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ గిరిధర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ కార్యదర్శి శ్రీలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి : అఖిలపక్ష రైతు సంఘం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు సత్వరమే పూర్తి చేయాలని కరపత్రాలను ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, వైసీపీ మాజీ మండలాధ్యక్షులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మకూరు ఉదయగిరి మెట్ట ప్రాంత మండలాలకు వరప్రసాదిని అయినసోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేసి సాగు త్రాగునీరు అందించాలన్నారు. ఆనాడు కామ్రేడ్ జక్కా వెంగయ్య సోమశిల హై లెవెల్ కెనాల్ కోసం ప్రయత్నాలు చేయాలని సూచించారు. 2005లో అనేక రకాల పాదయాత్రలు ధర్నాలు, 2007లో ఆమన నిరాహార దీక్షలు కూడా చేశామన్నారు. 2012లో సోమశిల హైలవల్ కెనాల్ పనులకు శంకుస్థాపనలు జరిగాయి. ఈ ఉద్యమానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. సోమశిల ప్రాజెక్టు కోసం జీసీ కొండయ్య అనేక ప్రయత్నాలు చేశారని తెలియజేశారు. 2013లో సోమశిల హైలైన్ కెనాల్ పనులు కోసం అగ్రిమెంట్ తర్వాత మెగా కంపెనీ వారు పనులు మొదలుపెట్టారు. అప్పటికాంగ్రెస్ ప్రభుత్వ కేటాయించిన నిధులను ఖర్చు పెట్టారని గుర్తు చేశారు. ఇప్పటికీ రెండు బడ్జెట్లలో



సోమశిల హై లెవల్ కెనాల్‌కు నిధులు కేటాయించలేదని, మూడో బడ్జెట్‌లో నిధులు కేటాయించి హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఫిబ్రవరి 14న ప్రవేశపెట్టే బడ్జెట్లో సోమశిల హై లెవెల్ కెనాల్‌కు అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పదవ తేదీ మర్రిపాడు సెంటర్‌లో జరిగే ధర్నాలో ఎక్కువ మంది రైతులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహమతుల్లా, వైసీపీ సోషల్ ఆక్టివిస్ట్ సుధాకర్, మాదాల సుబ్బారావు తిరుపతి ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## 15న నందవరంలో గంధమహోత్సవం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందవరం గ్రామ సమీపాన ఖాజా కండ్రికలో వెలసియున్న శ్రీశ్రీ హజరత్ షాషా హుస్సేన్ పీర్ బాబా వారి గంధ మహోత్సవం, కడప అమీన్ పీర్ సాహెబ్ దర్గా పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా ముహ్మద్ హుస్సేనీ ఖాదరి ఆయన ఆదేశాల మేరకు, ఈనెల 15వ తేదీ ఆదివారం రోజు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా కుల మతాల అతీతంగా జరిగే గ్రంథ మహోత్సవం ఈనెల 15వ తేదీన అనగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి నందవరం ముస్లిం బజార్ నుండి బాబా వారి గంధం. మేళా తాళాల ఫకీర్ల జరుబుల నడుమ, ఉరేగింపుగా ఖాజా కండ్రిక దర్గాకు ఉదయం 11 గంటలలోగా చేరుతుందని, దర్గా ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీగా అన్నదానం కార్యక్రమం నిర్వహించబడుతుందని, అనంతరం తెలుగులో ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలు జరుగుతాయని, బాబావారి గంధ మహోత్సవ వేడుకలు సందర్భంగా ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మదీనా హెచ్ ఎండి షేక్ ఇంతియాజ్, వారు పాల్గొంటారు. భకర్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని దర్గా నిర్వాహ కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి, షేక్ నవాబ్ జానీ, దర్గా కమిటీ గౌరవ అధ్యక్షులు, షేక్ అబ్దుల్ జలీల్లు కోరారు.

## మౌలిక వసతుల కల్పనే విద్యాంజలి లక్ష్యం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే విద్యాంజలి కార్యక్రమాల క్ష్యమని ఎంపీడీవో బీ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామాల్లో పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగ లు, ఆర్థికంగా స్థిరపడిన వారిని ఉపాధ్యాయులు కలిసి ఓ కమిటీ ఏర్పాటు చేసి విద్యాంజలి కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసి వారి సేవలను ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన, సులభరీతిలో విద్యనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కో-ఆర్డినేటర్ మాధవరావు, రిసోర్సుపర్సన్లు సుబ్బారెడ్డి, మున్నా, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి వైకాపాలో భారీ చేరికలు

● 40 కుటుంబాలకు కాకాణి ఆహ్వానం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన భారీ చేరికల కార్యక్రమం నిర్వహించారు. వెంకటాచలం మండలం వడ్డీపాలెం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యురాలు ఉప్పు మంజుల, రాఘవేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి 40 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. తెలుగుదేశం పార్టీని వీడి వైకాపాలో చేరిన కుటుంబాలకు మాజీ మంత్రి కాకాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతోందని తెలిపారు. సోమిరెడ్డి అవినీతి, అక్రమాలను తట్టుకోలేక ప్రజలు తెలుగుదేశం పార్టీని వీడుతున్నారని, అధికారంలో ఉన్నా సరే వైకాపాలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ మైండ్ గేమ్స్‌కు పాల్పడుతున్నా ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందని, ప్రజల మద్దతుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని భవిష్యత్తులో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని కాకాణి స్పష్టం చేశారు. ఈ చేరికలకు సహకరించిన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మందల వెంకట శేషయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలు మెరుగుపరచడానికి 'విద్యాంజలి' ఓ వరం

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి విద్యాంజలి కార్యక్రమం ఒక వరమని బుచ్చిరెడ్డిపాలెం ఎంఈఓ ఎం.దిలీప్ కుమార్ అభివర్ణించారు. శనివారం స్థానిక డిఎల్ ఎన్ఆర్ హైస్కూల్లో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన బోధన, నైపుణ్యాలు సహ పాఠ్య కార్యక్రమాలకు ఇది ఒక అద్భుత వేదిక అన్నారు. విద్యాంజలి కార్యక్రమంలో వాలంటీరు, ఎన్జీవోలు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద పాఠశాలల అభివృద్ధి తదితర ఎన్నో కార్యక్రమాలు చేపట్టడానికి వీలవుతుందన్నారు. యుడైస్ నంబర్ కలిగిన ప్రతి పాఠశాల విద్యాంజలి పోర్టర్‌లో నమోదు చేసుకుని వారికి కావలసిన సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఇందులో రిసోర్స్ పర్సన్స్‌గా పివి రత్నం, ఓ వెంకటేశ్వరరావు, గండికోట సుధీర్ కుమార్ లు వ్యవహరిస్తారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలను ఆన్లైన్లో ఎలా రిజిస్టర్ ఎలా రిజిస్టర్ చేసుకోవాలనే విషయంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

# వన సంపదకు రక్షణ ఏది ?



*(మొదటి పేజీ తరువాయి)*

తదితర చిన్న ప్రాణాలను సైతం కర్కసంగా మట్టుపెడుతున్న వేటగాళ్లు.. యదేచ్ఛగా మాంస విక్రయాలు జరుపుతుండడం అటవీ అధికారుల పర్యవేక్షణ వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు. దీనికి తోడు ప్రస్తుత సీజన్లో రిజర్వ్ ప్రాంతాలకు సమీపాన ఉన్న పొలాల్లో పంటలు సాగు చేస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఆదనుగా భావించిన వేటగాళ్లు ఏకంగా భూమి హక్కుదారుడైన రైతుకు తెలియకుండానే పొలం చుట్టూ విద్యుత్ తీగలు తీసి ఉంచడంతో ఆహార అన్వేషణ నిమిత్తం పంట పొలాల వైపు వస్తున్న అమాయక వన్యప్రాణులు విద్యుత్ తీగల రూపంలో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించక పోతుండడంతో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. పలు సందర్భాల్లో స్థానికుల నుంచి అటవీ అధికారులకు సమాచారం అంది.. వారు సంఘటనా స్థలానికి మృత్యువాత పడిన అమాయక అడవి జంతువుల మాంసం.. ఇతర. ఆనవాళ్లు కూడా అందకుండా వేటగాళ్లు జాగ్రత్త పడుతుండడం గమనార్హం. ఇదే క్రమంలో ప్రస్తుతం వేసవి సీజన్ సమీపిస్తున్నందున ఇప్పటికే అటవీ ప్రాంతాల్లోని చెరువులో గుంటలు మడుగులు వాగుల్లో నీరు క్రమక్రమంగా అడుగంటిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అటవీ ప్రాంతాల్లోని అమాయక వన్యప్రాణులు దప్పికతో అలమటిస్తూ.. దాహార్తిని తీర్చుకునేందుకు అవసరమైన నీటి కొరకు అన్వేషిస్తూ తమ తమ ఆవాస ప్రాంతాలకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న నీటి మడుగులు, కాలువలు, గుంటలు, దిగుడు బావుల వద్దకు పరుగు పరుగున వస్తున్న అమాయక అడవి జంతువులను వేటగాళ్లు మాటు వేసి అత్యంత కర్కశంగా వధిస్తూ.. విచ్చలవిడిగా మాంస విక్రయాలు చేస్తూ అధికారుల కళ్ళు కప్పి పారిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. జిల్లా అటవీశాఖ ఆధీనంలోని సహజ వనరులతోపాటు అరుదైన వృక్ష సంపద వన్య జాతుల సంరక్షణలో సమర్థవంతమైన పనితీరుతో పోలీస్ శాఖ జోరు పెంచుతుంటే.. జిల్లాలో అటవీ శాఖ పరిధిలోని నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి తదితర ఐదు రేంజ్ కార్యాలయాల పరిధిలో అనుభవంతోపాటు విధి నిర్వహణలో దూసుకెళ్లే సత్తా సామర్థ్యాలు కలిగిన అధికారులు.. సిబ్బంది ఉన్నప్పటికీ కేవలం ఉదయగిరి, ఆత్మకూరు రేంజ్ మినహా మిగతా మూడు రేంజ్‌ల పరిధిలో బాధ్యతా రహితమైన పనితీరుతో వరుస వైఫల్యాలను మూటకట్టుకుంటూ.. వెనుకబాటు తనానికి గురికావాల్సిన గడ్డ పరిస్థితుల మధ్య పనితీరు మెరుగుపరచుకోక పోగా, రోజురోజుకీ బేజారవుతున్నట్లు చర్చలు సాగుతున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అటవీ వనరుల.. సంపదను కాపాడుకోవాలన్న బాధ్యతలను తమ భుజస్కందాలపై వేసుకున్న పోలీసులు ఎక్కడికి అక్కడ నిఘా చర్యలు కట్టుదిట్టం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు లక్షలాది రూపాయలు విలువ చేసే అక్రమ సంపదను స్వాధీనం చేసుకొని అటవీ అధికారులకు అప్పగిస్తున్న వారి స్వచ్ఛమైన పనితీరు.. నిబద్ధతకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. అటవీ శాఖ అభివృద్ధి సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అధికారులు, సిబ్బందికి అవసరమైన భద్రత సౌకర్యాలతో భరోసా కల్పిస్తున్నప్పటికీ.. సంబంధిత ఉద్యోగుల పనితీరులో ఆశించిన స్థాయి పురోగతి కనిపించకపోతుండటంతో శాఖాపరమైన ప్రగతి సాధన లక్ష్యాలు ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది. దీనికి తోడు అటవీ శాఖపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండి.. బాధ్యతాయుతమైన నిధి నిర్వహణతో శాఖ పరమైన అభివృద్ధిని సాధించి ప్రభుత్వానికి.. అదేవిధంగా ఉన్నతాధికారులకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు కానుకగా సమర్పించి తమ సత్తా చాటుకున్న పలువురు రేంజ్ ఆఫీసర్లు.. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు.. సెక్షన్ ఆఫీసర్లతో పాటు, బీట్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు ఉద్యోగ విరమణ చేయడంతో మిగిలిన ఉద్యోగులకు శాఖాపరమైన అవగాహన పెంపొందించుకునేందుకు అవసరమైన సూచనలు, సలహాలు, నైపుణ్యత కొరవడినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి గాడి తప్పుతున్న అటవీ శాఖ వైఫల్యాలను చెక్క దిద్ది.. పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ : కావలి ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం 30వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు కావలి నియోజకవర్గ ప్రజలకు భారీ స్థాయిలో ఆర్థిక ఆరోగ్య సహాయాన్ని అందించామని తెలిపారు. 40 మంది లబ్ధిదారులకు 20 ఏడు లక్షల27, 97602 రూపాయలు చెక్కు లను శనివారం అందజేశారు. ఇప్పటివరకు మొత్తం 1319 మంది దరఖాస్తులు చేసుకోగా 962 మందికి 7,70,36, 586. మరో 357 మంది లబ్ధిదారులకు దరఖాస్తులు విచారణలో ఉన్నవని విచారణ అనంతరం త్వరలోనే చెక్కులు అందజేయపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా పూర్తిగా వ్యక్తిగతంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో వైద్యశాలలో చికిత్సలు చికిత్సలు చేసుకున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడతాయని అందించామని తెలిపారు. పేదవారికి సహాయం చేసే అవకాశం తన కల్పించిన కావలి నియోజకవర్గం ప్రజానీకానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున సహాయం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులతో దూసుకుపోనున్న వింజమూరు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోనున్నదని ఆదివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు ఎంపీపీ వనిపెంట హైమావతి తెలిపారు. శనివారం మండల సర్వసభ్య సమావేశానంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గడిచిన 40 సంవత్సరాలుగా ఏ ఒక్క నాయకులు పట్టించుకోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో నుడా సంస్థ తోడ్పాటుతో ఆదివారం శంకుస్థాపన కార్యక్రమంతో శ్రీకారం చుడుతున్నట్లు ఆమె తెలిపారు సుమారు కోటి రూపాయల పైచిలుకు నిధులతో స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారి వద్ద నుండి సిద్ధార్థ నగర్ వరకు ఈ డ్రైనేజీ ఏర్పాటును చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గత నాలుగేళ్లలో మండల అభివృద్ధి నోచుకోలేదని గత నెల ఐదవ తేదీన ఎంపీపీ మండల నూతన ఎంపీపీగా ఎన్నికైన వనిపెంట హైమావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ మొదటి సర్వసభ్య సమావేశంలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వింజమూరు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను చూసి

## రెండున్నర కోటి రూపాయలతో 70 పనులు

గతంలోనే తీవ్రంగా చలించాడని సుమారు పదికోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారుచేసి ఉంచడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం నుండి 87 లక్షల రూపాయలు మండల గ్రాంట్ నుండి 30 లక్షలను హెచ్చించి ఈ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా మండల పరిధిలోని 12 సెగ్మెంట్లలో త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీకి భయం పట్టుకుందని అందుకే సభను సజావుగా జరగకుండా అడ్డుకునేందుకు చాలా అడ్డంకులు సృష్టించారని వాటిని చేపించుకొని సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సమావేశానికి 12 మంది ఎంపీటీసీలు హాజరు కావలసి ఉండగా 11మంది ఎంపీటీసీలు ఒక కో ఆప్షన్ నెంబరు హాజరయ్యారు వారిలో ఆరుగురు ఈ సమావేశాన్ని వ్యతిరేకించినప్పటికీ ఐదు మంది ఎంపీటీసీలు ఒక కోఆప్షన్ నెంబర్, ఎంపీపీ కాస్టింగ్ ఓటుతో ఈ సమావేశాన్ని నిర్వహించామని దాంతో ధర్మమే గెలిచిందన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో మండల అభివృద్ధిని చేపడతామని తెలిపారు. ప్రస్తుతం వైసీపీ నేతలు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ ఉనికి కోల్పోతుందని భయంతో ఇలాంటి రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, పి.మల్యాద్రి చల్ల శ్రీనివాసులు యాదవ్ ఎంపీటీసీలు బి.సుమలత పల్లా పురుషోత్తం సాధం మౌనిక కాటం ప్రసన్న కో ఆప్షన్ సభ్యులు రఫీ నాయకులు కే.శ్రీనివాసనాయుడు బి.వెంకట రమణారెడ్డి బిజెపి మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి జయంత్ రెడ్డి, పల్లా మధు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని గిద్దలూరు పంచాయతీ పరిధిలలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం, శనివారం ఫాగింగ్ చేయించారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయించారు. గ్రామంలో కొంతకాలంగా దోమల బెడద ఎక్కువ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు పంచాయతీ సిబ్బందికి విన్నవిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చర్యలను చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం గ్రామంలోని అన్ని వీధుల్లో, ఊరు, ఎస్సీ కాలనీలో గ్రామ పంచాయతీ సిబ్బంది దోమల నివారణ మందును ఫాగింగ్ చేశారు.

## కలిసి విద్యాంజలిని విజయవంతం చేద్దాం : డీఈఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యాంజలి 2.0 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప జిల్లా విద్యాశాఖ అధికారి హరిప్రసాద్ హాజరయ్యారు. ప్రతి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న విధంగా ఇక్కడ కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమాన్ని బాధ్యత తీసుకొని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల అన్ని విధిగా విద్యాంజలి 2.0లో లాగిన్ కావాలని ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి బి.గోవిందయ్య సిహెచ్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా ప్రైవేటు వ్యక్తులు సమాజంలో భాగస్వాములతో పాఠశాలల అభివృద్ధికి దోహదపడే వినూత్న కార్యక్రమమని క్షుణ్ణంగా వివరించారు. డోనర్ యాప్‌లో యాక్టివిటీస్ నమోదు చేయాలన్నారు. గ్రామంలో చదువుకున్న నిరుద్యోగులు, ఉద్యోగులు, ఎన్నారైలు, దాతల సహకారంతో పాఠశాల పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. విద్యాంజలి కార్యక్రమం గురించి ఆర్పి పిఎన్ అనిల్ కుమార్ క్షుణ్ణంగా వివరించారు. అనంతరం హాజరైన వారందరికీ భోజన వసతి కల్పించలేరు.

## జగన్‌ను కలిసిన బొమ్మిరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శనివారం ఆత్మకూరుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్, వైసిపి ఇ.సినేత బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి కలిశారు. చెన్నైలో ఓ వివాహకార్యక్రమంలో పాల్గొనేందుకు జగన్మోహన్‌రెడ్డి వెళ్ళగా అక్కడ విమానాశ్రయంలో రాఘవేంద్రరెడ్డి కలిసి స్వాగతించి శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయ పరిణామాలు, జిల్లా రాజకీయాల గురించి వారు చర్చించుకున్నారు. పార్టీస్థితిగతులను గురించి వారు నిశితంగా చర్చించుకున్నారు.

## నేడే క్యాన్సర్ పై అవగాహన : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో నేడు క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తూ 3కే వాక్కు సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరవుతారని శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. తీరాలి కావలి ఆర్డీఓ కార్యాలయం నుండి విట్స్ కాలేజీ వరకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. క్యాన్సర్ పై ప్రజలలో అవగాహన పెంచడం ముందస్తు పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయడం ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొని ఎలా ప్రజలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఆహ్వాన పత్రిక అందుకున్న ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. ప్రజారోగ్య కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధిపై అవగాహన పెంచేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఇతర సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు అకస్మిక దాడులు

- పది లక్షలకు పైగా పిడిఎస్ బియ్యం స్వాధీనం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గత సంవత్సరం పై నుండి అక్రమ రేషన్ మాఫియా తమ జూలు విదిలించి విచ్చలవిడిగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇటు విజిలెన్స్ కానీ ప్రభుత్వ అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ పట్టీ పట్టనట్లుగా ఉండడం విశేషం. అయితే కావలి పట్టణంలో అధికార పార్టీకి చెందిన వారు ఈ వ్యాపారంలో కీలక పాత్ర పోషించడం విశేషం కావలి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ రైస్ మిల్ పై శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ రైస్ ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తూ ఇల్లీగల వ్యాపారాలు చేస్తూ, అధికారాన్ని చెలాయిస్తూ ఉండడం విశేషం. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఎక్కడ అవినీతి జరిగితే అక్కడ నేనుంటాను అని చెప్పి మాట్లాడిన కొద్ది క్షణాలకే ఈ రైస్ బిల్ పై విజిలెన్స్ దాడులు జరగడం విశేషం. దీనిపై విజిలెన్స్ అధికారులు కన్నేసి రైస్ మిల్ పై అకస్మికంగా దాడులు నిర్వహిస్తే రైస్ మిల్లులో పిడిఎస్ సుమారు పది లక్షలకు పైగా విలువ చేసే బియ్యాన్ని పట్టుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. దీనిపై ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. కేసు నమోదు చేసుకొని పిడిఎఫ్ బియ్యాన్ని తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వీపీఆర్ నేత్ర శిబిరానికి విశేష స్పందన

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో పేద గ్రామీణ వాసులకు కంటి వెలుగులు ప్రసాదిస్తున్న విపిఆర్ నేత్ర వాహన వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది. మండలంలో జరుగుతున్న వైద్య శిబిరాలలో భాగంగా శనివారం వింజమూరు ఎర్రబల్లి పాలెంలో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది సుమారు 4 30 పైచిలుకు కంటి రోగులు హాజరయ్యారు వీరందరికీ ప్రత్యేక పరికరం ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన 190 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవులు మాట్లాడుతూ.. విపిఆర్ నేత్ర వాహన వైద్య శిబిరానికి ఎంతో స్పందన ఉందని మన నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదిస్తున్న వేమిరెడ్డి దంపతులు సదా చిరస్మరణీయులని పేర్కొన్నారు పరోపకారార్ధం ఇదం శరీరం అన్న సూక్తి ప్రకారం వేమిరెడ్డి దంపతులు సేవ కోసమే కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గణపం సుదర్శన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు



గురజాల గోపి పట్టణ ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాసులు నాయుడు సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి నాయకులు దుదిగుంట శ్రీనివాసులు రెడ్డి గున్నం శ్రీనివాస్ రెడ్డి ఎన్నపల్లి పెంచలరావు చేజర్ల భాస్కర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి శ్రీనివాస నాయుడు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

# శివరాత్రి తిరునాళ్లకు ముస్తాబవుతున్న శివాలయం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా జలదంకి శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి తిరునాళ్లను భారీగా చేసేందుకు టిడిపి నాయకులు పులు గుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ చైర్మన్ కూరపాటి దయాకర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్నో తరాలుగా శివరాత్రి మహోత్సవం అంటే ఇలా చేయాలి అనే విధంగా జలదంకి శివాలయం తిరునాళ్ళు జరపటం అనవాయతి. ఆలయానికి దేవాలయ భూములు ఉండడంతోపాటు, ప్రభుత్వం నుంచి కొంత నగదు శివరాత్రి మహోత్సవానికి అందుతుంది. దీంతోపాటు ఔత్సాహికులు, స్వామి కార్యంలో తమ వంతు పాల్గొనాలని ఉద్దేశంతో తలా ఒక చెయ్యి వేసి ఔరా అనే విధంగా శివరాత్రి తిరునాళ్లు జరుపుతారు. ఇప్పటికే పాలక వర్గ సభ్యులు మధు మోహన్‌రెడ్డితో కలిసి తిరునాళ్ల నిర్వహణ కొరకు పక్కా ప్రణాళికను రూపొందించారు. చుట్టుపక్కల గ్రామాలనుంచే కాక, పలు పట్టణాల నుంచి జలదంకి శివాలయానికి వచ్చి భక్తులు మహాశివరాత్రి రోజున పరమశివుని దర్శించుకుంటారు. ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రత్యేక అభిషేకాలు పూజాదికాలు గ్రామోత్సవాలు నిర్వహిస్తారు. స్వామివారి అమ్మవార్లకు కల్యాణోత్సవం, అన్న సంతర్పణ మహా వైభవంగా జరుగుతాయి. మహాశివరాత్రి నుంచి తర్వాత రెండు రోజులు అంటే మూడు రోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు భారీ ఎత్తున ఏర్పాటు చేయడంతో, చుట్టుపక్కల గ్రామాలే కాకుండా పలు ప్రాంతాల నుంచి ప్రేక్షకులు వీక్షిస్తారు.

# పద్ధతిగా రాజకీయాలు చేయండి : టీడీపీ నాయకులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్ధతిగా రాజకీయాలు చేయాలని రాష్ట్ర మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఉద్దేశించి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సూచన చేశారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకత్వం మీడియా సమావేశం నిర్వహించింది. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి చూసి ఓర్వలేక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పట్ల విమర్శలు చేస్తున్నారని మాజీమంత్రి కాకాణిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి అధ్యక్షుడు నీలం మాట్లాడారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోకపోతే గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. మండల బీసీ సంఘం నాయకులు తిన్నెలపూడి సిద్దు మాట్లాడారు. అభివృద్ధి, ప్రజా సమస్యలు పైన



మాట్లాడితే బాగుంటుందని రాష్ట్ర మాజీ మంత్రి కాకాణికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు, సాగునీటి సంఘాల పాలకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా నారాయణ ఫార్మసీ కళాశాల వార్షికోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని నారాయణ ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఇందిర హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. గౌరవ అతిథులుగా డా. పి.శ్రీనివాసులురెడ్డి, డా. బి.రవిచంద్రన్, బీవీ రామారావు, వై.వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈపీసీ డైరెక్టర్ డా. బి.దత్తాత్రేయ శర్మ, నారాయణ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్.సుజాత, బోధనా-బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.అతిథులు తమ ప్రసంగాల ద్వారా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. విద్యా రంగంలో ప్రతిభ చూపిన అకడమిక్ టాపర్లకు, క్రీడలలో విజేతలు, రన్నర్స్‌కు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వార్షికోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించే వేదికగా విజయవంతంగా నిర్వహించారు.

## నేడు ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారమహోత్సవం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులపై కమిషనరు దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి ఉత్తర్వులను అనుసరించి ఆదివారం ఉదయం 9 గంటలకు దేవస్థాన ప్రాంగణం నందు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం నిర్వహించబడునని కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## సౌత్ మోపూరులో వ్యాధి నిరోధక టీకాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నందు సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సౌత్ మోపూరు బీసీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో జరిగే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టేపాటి అశోక్ పరిశీలించి, తగు సూచనలు ఇవ్వటం జరిగింది. అనంతరం వ్యాధినిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి తెలియ చేసి వారిలో మార్పు తీసుకుని వచ్చి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా షెడ్యూల్ ప్రకారం అర్హులైన గర్భవతులు మరియు పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు ఖచ్చితంగా వేయించుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలతో పాటు పౌష్టికాహారం సరైన మోతాదులో తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పిల్లలలో రక్తహీనత నిర్మూలన కొరకు 6 నెలల నుండి 5 సంవత్సరముల లోపు పిల్లలందరికీ ప్రతి బుధవారం, శనివారం 1ఎ.శ్రీ ఐరన్ ఫోలిక్ సిరప్ ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ప్రియా, ఆశా కార్యకర్త కృష్ణవేణి పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశ వ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొత్తూరు నుండి రామకోటయ్య నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కార్మికుల హక్కులను కల్పించాలని పని భద్రత కల్పించాలని మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సమ్మె కాలపు జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సుధాకర్, బి.నాగేశ్వర్‌రెడ్డి, కండె కోటేశ్వరరావు, మున్సిపల్ నాయకులు దేశమూర్తి, నాగేశ్వరరావు, 30, 31 డివిజన్ల మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## మత్స్య కళాశాలలో క్యాంపస్ సెలక్షన్ డ్రైవ్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మత్స్య కళాశాలలో శనివారం క్యాంపస్ సెలక్షన్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. వివిధ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డాక్టర్ టి.సుగుణ విచ్చేసి విద్యార్థులకు సూచన ఇచ్చారు. ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి చేసుకోవడం చాలా ప్రధానమైన అంశంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దౌర్జన్యంతో సమావేశం నిర్వహించడం సిగ్గుచేటు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం మెజారిటీ సభ్యులు లేకపోయినప్పటికీ దౌర్జన్యంగా అధికారులు సిగ్గుచేటని సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డిలు పేర్కొన్నారు శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంను మెజారిటీ సభ్యులు లేకుండా బయట వ్యక్తులు ప్రవేశించి నిర్వహించి మెజారిటీ సభ్యులను గురి చేశారని వారి పేర్కొన్నారు మండలంలో 12 ఎంపీటీసీలు ఉండగా 11 మంది ఎంపీటీసీలతో పాటుకో ఆప్షన్ సభ్యులు ఒకరు హాజర య్యారని వారిలో ఎంపీటీసీలు మోహన్ రెడ్డి ఆనంగి రమణయ్య యాకసిరి భవాని ఉంటా సువరత్నమ్మ పల్లాల కొండారెడ్డి ఒక వర్గంగా సమావేశానికి హాజరయ్యే ముందుగానే మెజారిటీ సభ్యులను ఈ సమావేశాన్ని వ్యతిరేకిస్తు న్నామని ఎంపీడీవోకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. కానీ ఎంపీడీవో ఎంపీపీ హైమావతి అధ్యక్షతన ఆమెను బలపరుస్తున్నఎంపీటీసీ సభ్యులు బసి రెడ్డి సుమలత కాటం ప్రసన్న పల్లా పురుషోత్తం సాధం మౌనిక కోఆప్షన్ సభ్యులు రఫీతో సమావేశాన్ని మెజార్టీ లేకపోయినప్పటికీ నిర్వహి స్తున్న పై అభ్యంతరం తెలిపినప్పటికీ ఎంపీడీవో తమ మాటలను పరిగణన లోకి తీసుకోకుండా సమావేశం నిర్వహించిఅజెండాలో పొందుపరిచిన అభి వృద్ధి పనులకు ఆమోదం తెలుపుకునే విధంగా ప్రయత్నించడం దారుణమ



న్నారు అయినా ఎంపీడీవో సుమారు 2.5 0 కోట్లు మండల పరిషత్ నిధు లు అభివృద్ధి అజెండా సభలో ప్రవేశపెట్టి ఎంపీపీ కాస్టింగ్ ఓటుతో ఆమో దం పొందడం దారుణమన్నారు అంతేకాకుండా దేవత మహల్ వద్ద జరిగిన కల్వర్టు పనుల గురించి సమావేశంలో లేవనెత్తగా విషయాన్ని దాటవేసేం దుకు అధికార పార్టీ నేతలు ఒక్కసారిగా సభ వద్ద రసాభాష చేసి సమా వేశంలో ఏదో విధంగా నిర్వహించాలని ఉద్దేశం తప్ప మరోటి లేదన్నారు ఎంపీపీ కాస్టింగ్ ఓటుతో ఆమోదం పొందిన సమావేశం చెల్లదన్నారు సభా మర్యాదలను పాటించలేదంటూ సభ నుంచి వెళ్లిపోయారు.

# విద్యాంజలి కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజాన్ని పాఠశాలను కలిపే డిజిటల్ వారిది అయిన కేంద్ర ప్రభుత్వ బృహత్తర కార్యక్రమము విద్యాంజలి 2.0కి సంబంధించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమం వింజమూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిధిలోని 47 ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిగా వ్యవహరించిన చలమయ్య విద్యాంజలి కార్యక్రమం యొక్క ఉద్దేశం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, పాఠశాల అవసరాలు, సేవలను అలాగే పాఠశాలకు వాలంటీర్ల యొక్క రిజిస్ట్రేషన్ ప్రక్రియ వంటి విషయాలను స్పష్టంగా తెలియజేశారు. విద్యాంజలి కార్యక్రమము యొక్క ప్రధాన ఉద్దేశంతో పాటుగా, స్కూల్ అవసరాలు (వాలంటీర్లు, పుస్తకాలు, ల్యాబ్స్, ఇన్‌ఫ్రా మొదలైనవి) పోస్ట్ చేయడం, సమాజం నుంచి సహాయం పొందడం వంటి అంశాలను క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, వింజమూరు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి వివరించారు. విద్యాంజలి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి మన పాఠశాలల అభివృద్ధికి అందరం భాగస్వాములు కావాలని మండల విద్యాశాఖ అధికారులు రమేష్ మధుసూదనరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది హాజరత్ రెడ్డి, జలీల్, ధర్మారెడ్డి, మౌనిక, శ్రీహరి పాల్గొన్నారు.

# ఐదుమంది మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఐదుమంది కుటుంబాల వారికి శనివారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 50వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయాకుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేలరూపాయలవంతున ఆర్థికసాయమందించారు. బుధవారం ఇటీవల మృతిచెందిన 3వవార్డుపరిధిలోని సయ్యద్‌లాలూ కుటుంబాన్ని, షేక్ హబీబున్నీసా కుటుంబాన్ని, 17వవార్డుపరిధిలో సయ్యద్ హైదారిబేగమ్ కుటుంబాన్ని, 22వవార్డు పరిధిలోని కర్రానాగేంద్ర కుటుంబాన్ని, 23వవార్డుపరిధిలోని చింతగుంట శ్రీనివాసులు కుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల



కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి ,మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, తెలుగుభారతి సేవాసమితి ప్రతినిధి కొల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆటో కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఆటో కార్మిక సంఘం (సిఐటియు) రూరల్ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప గుడి సెంటర్ నుండి పొదలకూరు రోడ్డు, డైకస్ రోడ్డు, బొల్లినేని సెంటర్ మీదుగా కెవిఆర్ పెట్రోల్ బంక్ వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం రూరల్ గౌరవాధ్యక్షులు పి.నరసింహారెడ్డి ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే.సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ తరువాత స్థానంలో ఆటో రంగం ప్రజలకు సేవలు అందిస్తున్నది. ఈ రంగంలో ఎక్కువ మంది నిరుద్యోగ యువత ఉన్నది. గత 30 సంవత్సరాల నుండి ఆటో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగిన సందర్భంలో ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి భద్రతా సహకారం లేదు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తా ఉన్న ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. ట్రాన్స్పోర్ట్ రంగం మీద విపరీతమైన ఆర్థిక భారాలు మోపుతుంది. ఈ చలానాల పేరుతో ఫిట్నెస్ సర్టిఫికెట్లు కు సంబంధించి, ప్రైవేట్ సంస్థలకు సెన్సార్ పద్ధతులు కట్టు పెట్టడం వంటి ప్రభుత్వ ఆలోచనలు ఆటో రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, కార్మికులపై ఆర్థిక భారాలు మోపుతున్నది. అదే విధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి, కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకుని రావడం వలన కార్మికులను బానిసలుగా మారే పరిస్థితి వచ్చింది. వీటికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున రవాణా రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం. సుధాకర్, కే.పెంచల నరసయ్య, ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్, ఆటో కార్మిక సంఘం నెల్లూరు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు పెంచలయ్య, డి.లవన్ కుమార్, కెవి శివాజీ, కోటేశ్వరరావు, శివ, మురళి, ముని, కృష్ణారెడ్డి, హమీద్, కుమార్, సత్యం, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉబెరిసాషన్ యాప్ ద్వారా డ్రోన్ అవగాహన

● జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సబ్ డివిజన్ నందు డ్రోన్ రైతులకు ఉబెరిసాషన్ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి మాట్లాడుతూ.. రైతులు ఉబెరిసాషన్ యాప్ ద్వారా డ్రోన్ కావలసిన రైతులు అప్లై చేసుకున్న ఎడల డ్రోన్స్ వాళ్లకి పంపించి స్ప్రే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే వ్యవసాయంలో ఇది ఒక కొత్త విప్లవంగా ప్రతి రైతు ఉపయోగించుకొనవచ్చును డ్రోన్స్ ద్వారా పురుగుమందులు కచ్చితత్వంతో స్ప్రే చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యవసాయ కూలీలు దొరక నటువంటి ఇటువంటి సమయంలో ఈ డ్రోన్స్ చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. నెల్లూరు రూరల్ మండలంలో నాలుగు డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రైతులకు కావలసిన సమయంలో ఈ డ్రోన్‌లో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సహాయ వ్యవసాయ అధికారి బి.శ్రీదేవి, నెల్లూరు రూరల్ వ్యవసాయ అధికారి నాగమోహన్, జెడి ఆఫీస్ వ్యవసాయ అధికారి మంజుల డ్రోన్స్ కలిగి ఉన్న రైతులు పాల్గొన్నారు.

## కోర్టులో ఉన్న భూములపై దౌర్జన్యం ఏమిటి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కోర్టు వివాదంలో ఉన్న భూములపై స్థానికుడుబొనిగి ఆనందయ్య దౌర్జన్యం చేసి ఆక్వా సాగుకు ఉపయోగిస్తున్న వస్తువులను తీసుకెళ్లాడని ఇది ఎంతవరకు న్యాయం అంటూ సమాధానం చెప్పాలని బాధితుడు టి శ్రీధర్ నిలదీశారు. శనివారం జరిగిన భూవివాదంపై ఆయన తన నివాసం నందు మీడియా సమావేశం నిర్వహించి వాస్తవ విషయాలు వెల్లడించారు. కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతాన తాము చాలాకాలంగా కొంత భూమి సాగు చేసుకుంటూ ఉన్నామన్నారు. ఇరువురి మధ్య వివాదంలో కోర్టు కేసు నడుస్తుందని ఇంకా పరిష్కారం కాకుండానే తనపై దౌర్జన్యం చేసి భూములు వద్ద మాట్లాడటం తగదు అన్నారు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి ఉన్నామని ఆ కక్షతోనే నేడు తన పొట్ట కొట్టే విధంగా ఇబ్బంది పెడుతూ దౌర్జన్యం చేశారని బాధితుడు తొండమనాటి ఆరోపించారు. గతంలో కూడా గ్రామానికి చెందిన సాయి కృష్ణ విషయంలో భూములు పైనే గొడవ పెంచుకొని కోర్టు వరకు వెళ్లి ఉన్నారని పేర్కొన్నారు. భూముల వద్ద జరిగిన సంఘటనపై పోలీస్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ అధికారులు న్యాయం చేయాలని కోరారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పాటు ఆయన దయవల్ల భూములు సాగు చేసుకుంటున్నామని బాధితుడు తెలియజేశారు. న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తామని బాధితుడు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీపధకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పధకాన్ని పేరుమార్చకుండా, నిబంధనలు మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని, ఈవిషయమై పోరాటానికి దిగిన రైతు అప్పలరాజుపై పిడియాక్ట్ కేసు రద్దు చేయాలని ఆత్మకూరు సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్ పధకాన్ని మార్చేలా నిర్ణయించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీజాతీయగ్రామీణ ఉపాధిహామీ పధకాన్ని పేరుమార్చి పనిదినాల్లో కోతపెట్టి, ఈపధకంలో 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఆదేశించడం రాష్ట్రాలను ఆర్థికంగా ఇబ్బందిపెట్టడం, పధకాన్ని నీరుగార్చే కుట్రగా ఉందని విమర్శించారు. మన రాష్ట్రంలో కూటమిప్రభుత్వానికి నాయకత్వం వహించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈపధకాన్ని వ్యతిరేకించకుండా అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని మరింత అప్పుల్లోకి దించి రాష్ట్ర ప్రజలపై భారం మోపడానికి సిద్ధపడ్డారని వారు విమర్శించారు. ఈపధకం పట్ల నూతన విధానాలను ఆయన వ్యతిరేకించకపోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఉపాధిహామీ పధకాన్ని పూర్తిగా కేంద్రస్థాయిలో ఆర్థికతోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కోరారు. రైతుల భూసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న రైతునాయకుడు అప్పలరాజుపై పిడియాక్టు కేసు పెట్టడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. ప్రజల గొంతుకను నొక్కేయాలని ప్రభుత్వం భావిస్తుందని వారు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలు తీవ్రంగా వ్యవరేకించాలని వారు కోరారు. వెంటనే అప్పలరాజును విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టా భూముల్లో ఉన్న ఇంటిని కూల్చేశారు..

- మంత్రి నారాయణకు, కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికా!
- మున్సిపల్ కమిషనర్ వివరణ ఇవ్వాలి
- బీజేపీ నేత మిడతల రమేష్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు డిమాండ్

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** అవసరం లేకపోయినప్పటికీ పట్టా భూమిలో నిర్మించుకున్న ఇంటిని కూల్చివేయడం సమంజసం కాదని, ఎలాంటి చర్యలు మంత్రి నారాయణతోపాటు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికేనా.. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వివరణ ఇవ్వాలని బిజెపి నేత మిడతల రమేష్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సమాధి శ్రీనివాసులు సంయుక్తంగా డిమాండ్ చేశారు. శనివారం మూలపేటలోని రామిరెడ్డి డ్రైన్ కాలవ మరమ్మతు పనులను పరిశీలించిన రమేష్.. సమాధి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పాములు మన్యం పట్టా భూముల్లో ఉన్న ఇంటిని మున్సిపాలిటీ కొలగొట్టిందిని, ఈ విషయంలో భారతీయ జనతా పార్టీకి చెందిన నిరుపేద బీసీ కుటుంబానికి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న కాలువ తూర్పు భాగానికి కలిపేందుకు కచ్చితంగా వంపు తిప్పాల్సి ఉందన్నారు. ఇల్లు పడ గొట్టకుండా అడ్డుగా ఉన్న కానుక చెట్టును మిషనరీ తో తీయమని అధికారులకు విన్నవించినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా ఏకంగా ఇల్లునే కూల కొట్టారన్నారు. గత 70 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సదరు పట్టా భూమిని 15 ఏళ్ల క్రితం కోర్టు రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ఆ భూమి అవసరం అయితే పట్టాదారునికి నోటీసు ఇవ్వడాన్ని మున్సిపల్ కమిషనర్ అవమానంగా భావించినట్లయితే కోర్టు కన్నా నోటీసు ఇవ్వాల్సిందన్నారు. కనీసం నోటీసులు లేకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా



నిరుపేద బీసీ కుటుంబం నిర్మించుకున్న ఇంటిని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రామిరెడ్డిడ్రైన్ లో చేస్తున్న నిర్మాణాలు సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ఉన్నాయన్న విషయాన్ని మున్సిపల్.. ఇరిగేషన్ అధికారులు గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంఎన్నారు. అధికారులను గౌరవించి విజ్ఞప్తి చేస్తే దుర్మార్గంగా మున్సిపల్ కమిషనర్ ఎందుకు వ్యవహరించారు. అతని మనసులో కూ టమి ప్రభుత్వానికి గాని, మంత్రి నారాయణకు గాని చెడ్డ పేరు తేవాలని తలంపు ఉన్నట్లుందని సందేహం వ్యక్తం చేశారు. వెంటనే కూల్చేసిన ఇంటిని తిరిగి పునర్ని ర్మించాలని, లేనిపక్షంలో లోకాయుక్తలో న్యాయం కోసం పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రాజేశ్వరమ్మ, విజయశ్రీ, పద్మావతి, సుజన, ఆదినారాయణ, ప్రభావతి, చిట్టిబాబు, దాసరి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా తయారైన ఆర్టీసీ బస్టాండ్ ఆవరం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణములో నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండు ఉన్నది నిత్యము వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. పోతుంటారు కానీ ఈ బస్టాండ్ ఆవరణంలో ఎంతోమంది వ్యాపారస్తులు వ్యాపారం చేసుకుంటూ బ్రతుకుతూ కార్పొరేషన్‌కి అధిక శాతం కప్పం కడుతూ ఉంటారు కానీ గతంలో ఎంతోమంది ఆర్టిసి డిపో మేనేజర్లు పనిచేసిన దాఖల్లో బస్టాండు ఆవరణం, గ్యారేజీ డిపో మేనేజర్ పర్యవేక్షణలో ఉంటూ కార్మికులకు కూడా పర్యవేక్షిస్తున్న డిఎంకు కొంచెం విధేయత చూపిస్తూ ఉండేవారు ప్రస్తుతం డిఎం అయితే అటువంటి పర్యవేక్షణ లేకుండా డిపో వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇక్కడ పరిస్థితులు వాతావరణం బట్టి ప్రయాణికులు తమ బిడ్డలను తీసుకురావాలన్న కాలేజీలకు వెళ్లాలన్న తమ బిడ్డలకు ఎక్కడ అనారోగ్యం పాలవుతారోనని ప్రయాణికులు బిక్కుబిక్కుమంటున్నారు. ప్రయాణికులకు వారి పిల్లలకు అనారోగ్యం వస్తే ఆర్టీసీ డిఎం బాధ్యత వహిస్తారా.? ప్రయాణికులు తమ మనో భావాలను దెబ్బతీస్తూ, బయటకు చెప్పుకోలేక సతమతం అవుతున్నట్లు సమాచారం. ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే ఆర్టీసీ కార్పొరేషన్ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇటువంటి డిపో మేనేజర్ వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నెల్లూరు జిల్లా ఉన్నత అధికారులు మరియు కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గత కొన్ని రోజులుగా రోడ్డును పగలగొట్టి ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ, వాటి మరమ్మత్తులు కూడా చేయలేని దుస్థితిలో ఉన్నందున వ్యాపారస్తులు పడుతున్న అవస్థలను గ్రహించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బీసీల సంక్షేమానికి ప్రభుత్వాలు చొరవ చూపాలి

- బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సహించాలి
- ప్రతి నియోజకవర్గంలోనూ బీసీ భవనాలు నిర్మించాలి
- సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అత్యధిక శాతం ఓటు బ్యాంకు కలిగిన బీసీ సామాజిక వర్గాల అభివృద్ధి సంక్షేమాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టితో చొరవ చూపాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం నగరంలోని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ భవనం నందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రక్రియ కార్యాచరణ అమలు పారదర్శకంగా పూర్తయితేనే ప్రత్యేక రిజర్వేషన్ వర్తింపుతో దారిద్ర రేఖకు దిగువనున్న ఎందరో బీసీ కులస్తులతోపాటు విద్యార్థులు, నిరుద్యోగులకు తగిన ప్రాధాన్యతతో మేలు జరుగుతుందన్నారు. ఎంతో ప్రతిభ నైపుణ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆపన్న హస్తం అందకపోతుండడంతో అన్నింటా వెనుకబాటు తనానికి గురవుతున్న బీసీ విద్యార్థులను ప్రభుత్వాలు తగిన చేయుటతో వెన్ను తట్టి ప్రోత్సహించాలని ఆయన కోరారు. అదేవిధంగా నిరుపేద కుటుంబాలకు చెందినబీసీ కులాలకు చెందిన ప్రజల సంక్షేమం దృష్ట్యా జిల్లా కేంద్రంతోపాటు ప్రతి నియోజకవర్గంలోనూ ప్రత్యేకంగా బీసీ భవన్ ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని ఆయన విన్నవించారు. అభాగ్యులు అనాథలు నిరాశ్రయులైన బాధితులకు ఆశ్రయం కల్పించి ఆదుకునేందుకు ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఆశ్రమాన్ని నెలకొల్పి ప్రభుత్వ ఆధీనంలోనే



ఉంచుకోవాలని ఆయన కోరారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అన్ని వర్గాల ప్రజలకు వినూత్న రీతిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వాలు విశేష ప్రజాదరణ చూరకుంటున్నాయని, ఇదే క్రమంలో బీసీలకు కూడా విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ, రాజకీయ రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించి సాధికారత వైపు ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు సహకరించాలని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఏఈఆర్వోలు, ఎన్నికల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ 55.19 శాతం మాత్రమే అయ్యిందని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి బీఎల్ వో తప్పనిసరిగా ఉండాలన్నారు. బీఎల్వో లేని పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి ప్రతిఒక్కరు విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో రామ్మోహన్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నీహా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** యజమానులు ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈవో కరీముల్లాతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 17 పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయిలు రూ.71,57,002లు ఉండగా ఇప్పటివరకు రూ.22,74,896లు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీలోపు పూర్తిగా వసూలు చేయాలన్నారు. పన్ను లు చెల్లించని, మొండి బకాయిదారులకు నోటీసులు అందజేయడంతోపాటు కొళాయి కనెక్షన్లు కట్ చేయడం, వారి నివాసాల ముందు పారిశుధ్య కార్మికులచే వినూత్న కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కావున ప్రతిఒక్కరు గమనించి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శునకాలు పట్టివేతకు ప్రత్యేక డ్రైవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్ నేతృత్వంలో వీధుల్లో సంచరించే పశు వులు, శునకాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే జంతువులను నియంత్రించే క్రమంలో భాగంగా అందుకున్న 6 ఫిర్యాదుల మేరకు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. స్థానిక వాకర్స్ రోడ్డు, నవాబు పేట ప్రాంతాలలో రోడ్లపై సంచరిస్తున్న 4 పశు వులను కల్లూరుపల్లి గోశాలకు తరలించారు. స్థానిక జెండా వీధి, ఏకె నగర్, రాజరాజేశ్వరి గుడి, చింతారెడ్డి పాలెం, వేపదరువు ప్రాంతాలలో 9 వీధి శునకాలను పట్టి స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటర్ కు తరలించారు.

# ఉప్పుటూరులో చంద్రన్న విద్యుత్ వెలుగులు

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలో 80 లక్షల రూపాయల వ్యయంతో చంద్రన్న విద్యుత్ వెలుగులు త్రీఫేస్ కరెంట్ పనులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రారంభించడం జరిగింది. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో 370 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయి. నెల్లూరు రూరల్ గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చేసేందుకు త్రీఫేస్ కరెంట్ పనుల ద్వారా నిర్విరామంగా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అలాబక్షు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ జలదంకి సుధాకర్, టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్,



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపూరు చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ అంబటి వెంకట సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ బెల్లంకొండ వెంకటరత్నం, టీడీపీ నాయకులు రాపూరు పెంచలయ్య, గూడాటి సుధీర్ రెడ్డి, అంబటి శ్రీనివాసులు రెడ్డి, నారాయణ, వెంకటేష్, సుంకర శీనయ్య, రాపూరు మస్తానయ్య, అచ్చి పెంచలయ్య, పుల్లా రెడ్డి, ప్రసాద్, పెంచాలబాబు, వెంకట రత్నం, రవీంద్ర, గుంజి రాధయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, అచ్చి పవన్, రాజేష్, రాధయ్య, మురళి, రాము, వెంకట కృష్ణయ్య, చెంచయ్య, బీజేపీ నాయకులు బెల్లంకొండ చెంచయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పైపులు పగిలి నీరు వృథా..

▸ పట్టించుకోని అధికారులు



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణారెడ్డిపాలెం పంచాయతీలో మెయిన్ పైప్ లైన్ పగిలి రెండు నెలలుగా వృధాగా నీరు పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాజుపాలెం వెళ్లే మేన్ రోడ్ ప్రక్కన పైప్ లైన్ పగిలింది. గ్రామానికి నీరు సరఫరా చేసేందుకు భగీరద కింద వేసిన పైప్ లైన్ పగిలి రెండు నెలల కాలంగానీరు వృధాగా పోతున్న సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదని దీనితో నీటికి ఇబ్బందులు కలగడమే కాకా మురికి నీరుకు పైపుల ద్వారా సరఫరా జరుగుతుంది. ఇప్పటి కయినా అధికారులు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు ఈ విషయమై కృష్ణారెడ్డి పాలెం పంచాయితీ కార్యదర్శి కె.కృష్ణ మాధురిని వివరణ కోరగా రెండురోజుల్లో మారమ్మత్తు చేయిస్తానని తెలిపారు.

# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ఆదివారం రసాభాషగా జరిగింది. ఎంపీపీ వనిపెంట హైమావతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి ముందుగా మండల స్థాయి అధికారుల యొక్క నివేదికను వివరించాలని కోరగా అధికారులు వివరిస్తున్న క్రమంలో ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి ఈ సమావేశానికి హాజరైన మెజారిటీ ఎంపీటీసీలు ఈ సమావేశాన్ని వ్యతిరేకిస్తున్నామని అభివృద్ధికి వ్యతిరేకం కాదని వారు పేర్కొన్నారు మాకు ఎటువంటి ఆమోదయోగ్యం కాదని ఈ పనులను రద్దుపరిచి వాటి స్థానంలో మండల అభివృద్ధికి ఉపయోగపడే పనులను ఎంపీటీసీ సభ్యుల ఆమోదంతో చర్చించి వాటిని పరిగణలోకి తీసుకుని నూతన పనులను ఆమోదించవలసిందిగా తాము కోరుతున్నామని ఆయన తెలిపారు ఈ క్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ సభ్యులు సమావేశము వ్యతిరేకించేవారు తమ హక్కును తెలపవచ్చని చట్టం ఏదైతే సూచిస్తుందో దాని ప్రకారం సమావేశాన్ని నిర్వహిస్తామే తప్ప సమావేశాన్ని రద్దు పరచమని తెలపడంతో సభలో గందరగోళం నెలకొంది ఈ క్రమంలో జడ్పీటిసి సభ్యులు ధనపం బాలకృష్ణారెడ్డి మైక్ తీసుకొని మాట్లాడేందుకు ప్రయత్నించగా ఎంపీడీవో మైకు మైకులు ఇవ్వాలని కోరగా జడ్పీటిసి జెడ్పీటిసి మైకు విడువకపోవడంతో ఎంపీపీ మైకు ఇవ్వాలని జడ్పీటిసిని కోరినప్పటికీ ఆయన మైకు ఇవ్వలేదు దాంతో సమావేశం ముందు వరసలో కూర్చున్న సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపీపీ అనుమతితోనే సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు మైకు కోరవచ్చు కానీ సమావేశం రసా భాషగా నిర్వహించాలని ఉద్దేశంతో ఇలాంటి పనులు చేయకూడదని అనగా దాంతో జడ్పీటిసి మాట్లాడుతూ తనకు సభా నిబంధనలు తెలుసని తన కుటుంబంలో వారు సర్పంచులు జడ్పీటిసిలుగా ఎంపీపీగా ఎంపీటీసీలుగా అనేక పదవులు నిర్వహించామని తనకు సభా నిబంధనలు చెప్పాల్సిన అవసరం లేదని ఒకంత ఆగ్రహంతో బాలకృష్ణారెడ్డి ఊగిపోయారు ఈ క్రమంలో పల్లాల కొండారెడ్డి జీబికేఆర్ ఎస్టి కాలనీ సమీపంలోని ఆ కాలనీవాసులకు సంబంధించిన భూములను నుడా కు అప్పజెప్పడం అన్యాయం అన్నారు అంతే కాకుండా బొమ్మరాజు చెరువు వద్ద ప్రభుత్వ భూములను గురించి ప్రస్తావిస్తున్న సందర్భంలో సొసైటీ చైర్మన్ ఆ భూములతో నీకేం పని అంటూ తాము 40 కుటుంబాల వారిని ఆ భూములు హక్కులు కలిగి ఉన్నామని గౌరవ న్యాయస్థానంలో కూడా మేము గెలిచామని అంటున్న గ్రామంలో ఒక్కసారిగా ఒకరినొకరు పరుష పదజాలంతో దూషించుకున్నారు ఎస్సై వీర ప్రతాప్ ఏ ఎస్ ఐ జయరాజ్ సభ్యులను సర్ది చెప్పే ప్రయత్నం చేశారు అభివృద్ధి విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కొండారెడ్డి సహచర ఎంపీటీసీలు సమావేశం నుండి బయటకు వెళ్లారు అనంతరం సమావేశంలో ఉన్న ఎంపీటీసీలతో కో ఆప్షన్ సభ్యులతో ఎంపీపీ కాస్టింగ్ ఓటుతో అజెండలో పొందుపరిచిన అభివృద్ధి పనులకు ఆమోదిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలుతదితరులు ఉన్నారు.

## వీఎస్‌యూలో జాతీయ వర్క్‌షాప్ ముగింపు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో పిఎం-ఉషా నిధులతో నిర్వహించిన 'హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో ఏఐ' పై రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్ శనివారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస్ రావు, హెచ్ ఆర్ రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. రిసోర్స్ పర్సన్ అబ్దుల్ రజాక్ నాయుడు ఏఐ ద్వారా రిక్రూట్‌మెంట్, శిక్షణ, పనితీరు మూల్యాంకనంలో వచ్చిన మార్పులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయగా, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు సంస్కారం తప్పనిసరి : ఎమ్మెల్యే సోమిరెడ్డి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రాజకీయాల్లో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, నీచమైన భాష ప్రజాప్రతినిధులకు శోభించవని సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అల్లీపురంలో జరిగిన తెలుగుదేశం పార్టీలో చేరికల కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉపయోగిస్తున్న భాషను వైసీపీ శ్రేణులే ఖండిస్తున్నారని పేర్కొన్నారు. తాము ఎప్పుడూ వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను లక్ష్యంగా చేసుకోలేదని, వైసీపీ పాలనలో కాకాణి చేసిన దోపిడీలు, పాపాలనే ప్రజల ముందు ఉంచామని సోమిరెడ్డి తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఈ అంశాలను బయటపెట్టామని, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే జీవిస్తున్నామని చెప్పారు. రాజకీయంగా ఎన్నో కుటుంబాలతో పోరాటాలు చేసినా, ఎవరూ తల్లిదండ్రులు, పుట్టుకలపై దుర్మార్గంగా మాట్లాడలేదని, ఒక్క కాకాణి మాత్రమే ఆ స్థాయికి దిగజారాడని విమర్శించారు. ఒక రాజకీయ ప్రత్యర్థిపై నకిలీ పత్రాలు సృష్టించి విదేశాల్లో ఆస్తులున్నట్లు ఆరోపణలు చేసిన వ్యక్తిగా కాకాణి చరిత్రలో నిలిచిపోతాడని వ్యాఖ్యానించారు. కాకాణికీ కుటుంబం ఉందని, తల్లిదండ్రులు ఉన్నారని గుర్తుచేస్తూ, తాము అదే భాష మాట్లాడితే ఆయన కుటుంబ సభ్యులు అంగీకరిస్తారా అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులుగా వ్యవహరిస్తున్నప్పుడు సంస్కారంతో మాట్లాడాలి, తల్లిదండ్రులపై కనీస గౌరవం చూపించాలన్నారు. కాకాణి అండ్ బ్యాచ్ భాష, పద్ధతులు నచ్చకే వైసీపీ నుంచి బలమైన నాయకులు, కార్యకర్తలు బయటకు వస్తున్నారని, వెంకటాచలం ప్రాంతానికి చెందిన యువత టీడీపీలో చేరడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ యువనేత యనమల రాజేంద్ర ఆధ్వర్యంలో వెంకటాచలం వడ్డిపాళెం, ఇడిమేపల్లి వడ్డిపాళెం ప్రాంతాలకు చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఉప్పు అశోక్, ఉప్పు పద్మయ్య, తురకా బాలరాజు, ఉప్పు దయాకర్, ఉప్పు సాయిబాబా, అంకయ్య, ప్రసాద్ తదితరులను సోమిరెడ్డి ఆత్మీయంగా ఆహ్వానించారు.మా కూటమి పాలనలో ఎవరైనా పొరపాట్లు



చేస్తే ఊరుకునేది లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.